# రెండవ FIPIC సదస్సు సమయములో ప్రధాన మంత్రి ద్వైపాక్షిక సమావేశాలు

ఆగష్టు 21, 2015

ఈ రోజు మధ్యాహ్నం జైపూర్ లోని రాంబాగ్ ప్యాలెస్ లో గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఫిజి రిపబ్లిక్ ప్రధాన మంత్రి జోసైయ వి. బైనిమరమ, ఇన్డిపెన్డెంట్ స్టేట్ ఆఫ్ పపువా న్యూ గినీ ప్రధాన మంత్రి, HE పీటర్ ఓ నీల్, వనాలు రిపబ్లిక్ ప్రధాన మంత్రి HE సాటో కిల్మాన్ మరియు నౌరు రిపబ్లిక్ రాష్ట్రపతి HE బారోన్ దివావేసి వాక లతో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు. ఈ సమావేశాలు జైపూర్ లో ఈ రోజు అనగా రెండవ FIPIC (ఫోరం ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోపెరేషన్) సదస్సు ముందు రోజు జరిగాయి.

పైన చెప్పిన నేతలందరు UN సంస్కరణలకు మరియు సంస్కరించబడిన UN భద్రత మండలి లో శాశ్వత సభ్యత్వానికి కాను భారత అభ్యర్ధిత్వానికి తమ గట్టి మద్దతు తెలిపారు. వాతావరణ మార్పుల వలన కలిగే ప్రభావాలను తట్టుకొనే సాంకేతిక పరిజ్ఞానాన్ని అనువర్తించే విషయములో పసిఫిక్ ఐలాండ్ దేశాలతో కలిసి పనిచేస్తామని ప్రధాన మంత్రి మోది వారికి హామీ ఇచ్చారు మరియు విపత్తు ఉపశమనములో భారత్ యొక్క పూర్తి సహాయాన్ని ప్రకటించారు.

రెండు దేశాల ప్రమేయము కలిగివుండి భారత దేశ వైద్య రంగములో దిట్ట అయిన వారి సహకారము తో, తమ ప్రాంతములో కేంద్ర బిందువులా వుండే, ఓ వైద్య కేంద్రాన్ని ఫిజి లో ఏర్పాటు చేసే విషయములో సహకారం గురించి ఫిజి ప్రధాన మంత్రి మాట్లాడారు. భారత సహకారము తో ఫిజి లో ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్ పెట్టాలన్న తన ఆకాంక్ష మరియు పర్యాటక రంగములో పెట్టుబడుల గురించి కూడా ఆయన చెప్పారు. ఇరు పక్షాలు రక్షణ మరియు భద్రత రంగాలలో తమ సహకారాన్ని మరింత పెంచాలని అంగీకరించారు, మరియు

ఈ విషయమై తత్సంబంధిత డెలిగేషన్లు త్వరలో ఫిజి లో సమావేశమవనున్నారు. వ్యవసాయం మరియు డైరీ రంగములో భారత్ ఫిజి కు సహకారం అందించనుంది మరియు విపత్తులను ఎదుర్కొనే విషయములో సామర్థ్యాన్ని పెంచేందుకు సహకరించనుంది. ఫిజి లో వాణిజ్య అవకాశాలు, ముఖ్యంగా కట్టుబడి రంగములో, వెతికెందుకు త్వరలో భారత వాణిజ్య డెలిగేషన్లు ఫిజి సందర్శిస్తాయని అంగీకరించారు.

పపువా న్యూ గినీ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ముఖ్యంగా రోడ్లు, రహదారులు మరియు విమానాశ్రాయలు, కొరకై భారత్ తన సహాయాన్ని అందింస్తుంది. ఈ విషయమై భారత ఏక్సిమ్ బాంక్ నుండి US$ 100 మిలియన్ రుణం కావాలని PNG తెలిపింది, వారి కోరికను అనుకూలంగానే చూడబడుతుంది. ఇరు పక్షాలు రక్షణ, సామర్థ్య పెంపుదల, ప్రజా పరిపాలన, వైద్యం, విద్యా మరియు ఆయిల్ మరియు గ్యాస్ రంగాలలో తమ సహకారాన్ని పెంచాలని అంగీకరించారు. దగ్గర భవిష్యత్తులో ONGC విదేశ్ తో తమ సహకారం మరింత ముందుకు వెళ్తుందని PNG ఆశాభావం వ్యక్తం చేసింది. భారత్ త్వరలో ఓ వాణిజ్య డెలిగేషన్ ను PNG కు పంపనుంది.

వనాటు ప్రధాన మంత్రి మరియు PM మోది UN సంస్కరణల గురించి మరియు వనాటు లో సామర్థ్య పెంపుదల గురించి చర్చించారు. నిధులు అందుకుంటున్న దేశము ఆ నిధులను ఏ ఉద్యేశ్యం కొరకు అందుకొన్నారో వాటికే ఉద్దేశించాలని మరియు చెప్పిన అవసరాల కొరకే వాడాలని వారు అంగీకరించారు. ఈ సందర్భముగా, పామ్ తుఫాను నేపథ్యములో సమయానికి భారత ఇచ్చిన US$ 250,000 నగదు మద్దతు కై వనాటు భారత్ కు తమ కృతజ్ఞతలు అందించింది.

పెరుతుగున్న సముద్ర స్థాయిని ఎదుర్కొనేందుకు సముద్ర గోడలు నిర్మించే విషయములో భారత్ అందించిన సహాయానికి నౌరు భారత్ కు తమ మెచ్చుకోలు తెలిపింది. ఈ అభివృద్ధి

సహకారాన్ని ముందుకు తీసుకువెళ్లాలని మరియు వాతావరణ మార్పుల వలన కలిగే తీవ్ర ప్రభావాలను మరియు విపత్తులను ఎదుర్కొనేందుకు నౌరు సామర్ధ్యాన్ని నిర్మించాలని ఇరు పక్షాలు అంగీకరించారు.  నౌరు హార్బర్ లో నౌకలు ఏ ఇబ్బంది లేకుండా ఆగటానికి అక్కడి మూరింగ్ ను మరమ్మత్తు చేసే విషయములో నౌరు తో కలిసి పనిచేయాలని తమ నిపుణులకు భారత్ చెప్పనుంది.

జైపూర్

ఆగష్టు 21, 2015